

పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ పార్టీ షాబాద్ మండలం మల్లారెడ్డిగూడ శ్రేణులు

## పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, డిసెంబర్ 21: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిశారు. లగచర్ల ఘటనలో పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని శనివారం నగరంలోని ఆయన నివాసంలో షాబాద్ మండలంలోని మల్లారెడ్డి గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. వారి వెంట మల్లారెడ్డి గూడ మాజీ సర్పంచ్ పరిగి గణేశ్‌గౌడ్, పార్టీ నాయకులు మల్లారెడ్డి, శేఖర్‌గౌడ్, శ్రీను, రాజు, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి

## కరాటేతో ఆత్మస్థైర్యం
### ఏసీపీ రంగస్వామి

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 21: కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ఏసీపీ రంగస్వామి అన్నారు. పట్టణంలోని విజయనగర్ కాలనీ పార్కులో శనివారం యాదవ బుడోఖాన్ కరాటే క్లబ్ 38వ వార్షికోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, సీఐ విజయ్‌కుమార్, మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు రమేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే కరాటే నేర్చుకోవాలన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా మానసిక స్థైర్యాన్ని కలిగిస్తుందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది చిన్నారులకు కరాటే విద్యను అందిస్తున్న మాస్టర్లు సాయినాథ్, ఉత్తేజ్‌లను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఫౌండర్ మల్లేష్‌యాదవ్ సేవలను కొనియాడారు. అనంతరం చిన్నారులకు బెల్టులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కార్తిక్, రఘుసాయిరామ్, సుచిత్ర, వ్యాపారవేత్త రమేశ్, న్యాయవాది అనురాధ, మాస్టర్లు పాల్గొన్నారు.

# అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

**అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన వివిధ పార్టీల నాయకులు, సంఘాల నేతలు**



పెద్దఅంబర్‌పేట: రావినారాయణరెడ్డి కాలనీలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 21: అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తూ అవహేళన చేసిన కేంద్రమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావినారాయణరెడ్డి చౌరస్తాలో కేంద్రమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, యాదగిరి, కేతరాజు నర్సింహ, ప్రసాద్, మధు, నారాయణరెడ్డి, రాములు, నారాయణ, శ్రీనివాస్‌సాగర్, చందన, సుజాత, దేవమ్మ, నిరంజన్, యాదగిరి, వీరేశ్, సాయిలు, వినోద్, సైదులు, గణేశ్, భాను, క్రాంతి, మోహన్ పాల్గొన్నారు.

**అమిత్‌షా వ్యాఖ్యలు సరికాదు**

ఇబ్రహీంపట్నంరూరల్ : అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు సరైంది కాదని ధర్మసమాజ్‌పార్టీ జిల్లా నాయకుడు భవానిశేఖర్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ధర్మసమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ధర్మసమాజ్‌పార్టీ నాయకులు ప్రవీణ్‌కుమార్, శేఖర్, ప్రదీప్, చక్రపాణి, లింగం, లింగస్వామి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



కడ్తాల్: తలకొండపల్లిలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత, కుల సంఘాల నాయకులు

**అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం**

ఆమనగల్లు : అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం మండల పరిషత్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం నేతలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మహేశ్, సంఘం నాయకులు శంకర్, హఫీజ్, వంకేశ్వరం భీమయ్య, యాదయ్య, సాయిలు, మైసయ్య, రమేశ్, సుందర్ పాల్గొన్నారు.

**క్షమాపణలు చెప్పాలి**

చేవెళ్లటౌన్ : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణలు చెప్పాలని సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామస్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్‌ను అవమానించడం దారుణమన్నారు. అంబేద్కర్‌ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని తెలిపారు.

**అమిత్ షా దిష్టిబొమ్మ దహనం**

కడ్తాల్ : అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళిత సంఘాలు, కేవీపీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో, అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అభిమానించే కోట్లాది మంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అవమానపరిచేలా అమిత్‌షా వ్యాఖ్యలు చేశారన్నారు. ఆయనను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, అంబేద్కర్-పూలే జాతర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య, డీబీఎస్ జిల్లా కార్యదర్శి రమేశ్, సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, మాల మహానాడు నాయకుడు వెంకటయ్య, డీవైఎఫ్ఐ నాయకుడు శివశంకర్, నాయకులు బాలరాజు, నర్సింహ, చంద్రయ్య, కుమార్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలోనే ప్రజావాణి
### ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 21 : ప్రతిసోమవారం జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రజావాణికి అధిక మొత్తంలో వినతులు వస్తున్నందున ఇకపై డివిజన్‌స్థాయిలో ప్రజావాణి నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశించారని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వినతులు అందజేయాలని కోరారు. అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

**ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి**

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరుస బస్ ప్రమాదాలపై ఫిర్యాదు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 21: మండల పరిధిలోని చన్వెల్లిలో సిల్వర్‌డెల్ స్కూల్ బస్సు ప్రమాదంపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు ఫిర్యాదు చేసి పాఠశాల ప్రిన్సిపాల్ పైన తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. అధికారులు వెంటనే స్పందించి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. లైసెన్స్‌లేని డ్రైవర్‌తో బస్సులు నడిపించడంతో తరచూ ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. స్కూల్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

## మెగా హెల్త్ క్యాంపు

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 21 : మండలంలోని బాటసింగారంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు ఆదేశాల మేరకు కామినేని దవాఖాన వారి సౌజన్యంతో శనివారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, అబ్దుల్లాపూర్‌మెట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 459 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, భద్యానాయక్, 30 మంది వైద్యులు, 16 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్‌ను నియంత్రించాలి

ఆర్కేపురం, డిసెంబర్ 21 : సరూర్‌నగర్ పోస్టాఫీసు చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ ట్రాఫిక్ సీఐని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ బొమ్మ చౌరస్తా ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ జామ్ కావడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.

# విద్యార్థులు గణితంలో రాణించాలి



కడ్తాల్: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మొయినాబాద్, డిసెంబర్21: విద్యార్థులు గణితంలో రాణించాలని ఎంపీడీవో సంధ్య అన్నారు. గణిత పితామహుడు శ్రీనివాసరామానుజం జయంతిని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన కోసం బోధనా ఉపకరణాలను విద్యార్థులు తయారు చేశారు. ప్రదర్శనలో సీనియర్ విభాగంలో మొదటి బహుమతి కే పీటర్(10వ తరగతి), రెండో బహుమతి రాంచరణ్, నాగప్రసన్న, భానుప్రకాశ్ గ్రూప్‌నకు అందించారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతి ప్రణతి, ప్రసన్న(6వ తరగతి), రెండవ బహుమతి నవ్యశ్రీ, వర్షిత (7వ తరగతి) గ్రూప్‌నకు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, శంకర్‌పల్లి ఎంఈవో సయ్యద్ అక్బర్, మండల ఆఫీసర్ మల్లయ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హమీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గణితశాస్త్రం చాలా విలువైనది**

కడ్తాల్ : మానవుడి జీవితంలో గణితం చాలా ముఖ్యమైనదని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్ వ్యవస్థాపకుడు శేషగిరిరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక సభ్యుడు రమేశ్, ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు చేసిన గణిత నమూనాలను తిలకిస్తున్న ఎంపీడీవో సంధ్య, ఎంఈవో వెంకటయ్య

## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం




ధ్యానం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆమనగల్లు, డిసెంబర్ 21: పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్‌లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ధ్యానం చేసింది. ధ్యాన సాధనతో మానసికోల్లాసం, మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని పాఠశాల నిర్వాహకులు ప్రదీప్‌కుమార్, శివలింగం, సంజీవ్‌కుమార్, వెంకటేశ్ తెలిపారు. చిన్నప్పటి నుంచే ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమతి, సమ్రిన్, ఆసియా, జయలక్ష్మి, బాలీశ్వర్, నిఖిత, మౌనిక, జ్యోతి, అనూష, సునిత, సరస్వతి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

కడ్తాల్, డిసెంబర్ 21: ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. శనివారం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాతగుప్తాను హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామకృష్ణగుప్తా, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌గుప్తా మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుపేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్ అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న కిరాణ దుకాణాలను నిర్వహిస్తున్న వారి కోసం, ప్రత్యేక నిధులు కేటాయించి వారికి అధిక రుణాలను అందించాలన్నారు. అంతకముందు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 21 : భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ) శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు నర్సింహ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో సీపీఐ శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నీలమ్మ, నర్సింహ, లక్ష్మయ్య, రామకృష్ణ, నర్సింహ, సీతయ్య, మారయ్య, నర్సింహ పాల్గొన్నారు.

## మహిళ మృతి కేసులో వ్యక్తికి జైలుశిక్ష

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 21 : మద్యం మత్తులో వాహనం నడిపి మహిళ మరణానికి కారణమైన వ్యక్తికి కోర్టు 10 ఏండ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందిన ఫిరంగ రవి, తన భార్య లక్ష్మితో శంకర్‌పల్లి దవాఖానకు వచ్చాడు. చికిత్స అనంతరం బైక్‌పై స్వగ్రామానికి బయల్దేరాడు. రామంతపూర్ శివారులోకి వెళ్లగానే నవాబుపేట మండలం మాదారానికి చెందిన కావలి అనిల్‌కుమార్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త రవి ఫిర్యాదు మేరకు పోలీసులు చార్జిషీట్ ఫైల్ చేసి కోర్టుకు సమర్పించారు. విచారణ అనంతరం ఎల్బీనగర్ 9వ సెషన్స్ కోర్టు జడ్జి హరీష నిందితుడికి 10 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధిస్తూ శనివారం తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణలో భాగంగా కీలకంగా పనిచేసిన పోలీసులను అభినందించి రివార్డు ప్రకటించామని సీఐ తెలిపారు.

# అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి



ఆమనగల్లు : మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్



షాబాద్ మండలం సంకెపల్లిగూడలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో అపర్ణ

ఆమనగల్లు, డిసెంబర్ 21: అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక నిష్పక్షపాతంగా జరుగాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు ఏర్పాటు చేసిన కమిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు ఉండటం సబబు కాదన్నారు. ప్రభుత్వం అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనూనాయక్, రమేశ్‌నాయక్, వెంకటేశ్, శివకుమార్ ఉన్నారు.

**పకడ్బందీగా సర్వే చేపట్టాలి**

షాబాద్ : గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో వివరాలు పకడ్బందీగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. అర్హులను గుర్తించి ప్రభుత్వానికి వివరాలు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, సిబ్బంది తదితరులున్నారు.

**సర్వే అధికారులకు ట్యాబ్‌లు అందజేయాలి**

ఆమనగల్లు : ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న వార్డు అధికారులకు వెంటనే ట్యాబ్‌లు అందజేయాలని సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జంతుక శంకర్ కోరారు. శనివారం ఆమనగల్లు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సర్వే చేస్తున్న వార్డు అధికారులకు ట్యాబ్‌లు ఇవ్వకపోవడం వలన వారి వ్యక్తిగత సమాచారాన్ని నిక్షిప్తం చేసేటప్పుడు సాంకేతిక కారణాల వలన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న వార్డు అధికారులకు ట్యాబ్‌లు అందజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్, మైనార్టీ నాయకులు మోహిన్ పాల్గొన్నారు.



## ఆలయ హుండీ లెక్కింపు

కడ్తాల్, డిసెంబర్ 21: తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలను శనివారం లెక్కించారు. వారం రోజులపాటు స్వామి వారి బ్రహ్మోత్సవాల వైభవంగా జరిగాయి. ముగింపు సందర్భంగా హుండీలను లెక్కించగా, రూ.53,080 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో స్నేహలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పవన్‌కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ అమృత, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు స్వామిగౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, అర్చకుడు నరసింహాచారి, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు శ్రీశైలం, కృష్ణారెడ్డి, హరిమోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కుమార్, శివ, వెంకటేశ్, హరీశ్, పర్వతాలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ షెడ్ నిర్మాణాల సీజ్

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 21: అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దఅంబర్‌పేటలోని 230, 231 సర్వే నంబర్లలో, కుంట్లూరులోని 240, గౌరెల్లిలోని 191 సర్వేనంబర్‌లో అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ షెడ్ నిర్మాణాలను శనివారం సీజ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి స్పష్టంచేశారు.




నిర్మాణాలను సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది




కరాటే విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

## ఘనంగా ఖేలోత్సవ్

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 21: పెద్దఅంబర్‌పేట లక్ష్మారెడ్డి పాలెంలోని డిస్కవరీ ఓక్స్ పాఠశాలలో ఖేలోత్సవ్ 2.0 పేరుతో క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన కవాత్, క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కే జాన్ మనోజ్‌కుమార్ అన్నారు. కార్యక్రకమంలో పాఠశాల డైరెక్టర్ నీలిమ, ప్రధానోపాధ్యాయుడు అంజుమ్, క్రీడా శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చేవెళ్లలో రోడ్డును కమ్మేసిన పొగ మంచు

## కమ్ముకున్న పొగ మంచు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 21: ఉదయం 9 అవుతున్నా పొగమంచు తొలగలేదు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పొగ మంచు కమ్ముకోవడంతో దారి తెలియక రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు. ఉదయం 9 తర్వాత ప్రజలకు సూర్యుడు దర్శనం ఇచ్చాడు.



పొగ మంచు లో లైట్ వేసుకుని వెళ్తున్న వాహనదారులు